# బీఆర్ఎస్‌లో చేరికల జోష్

- కాంగ్రెస్, బీజేపీల నుంచి పెద్దఎత్తున బీఆర్ఎస్‌లోకి..
- అభివృద్ధి, సంక్షేమానికి జైకొడుతున్న ప్రజలు
- ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి
- పార్టీలోకి చేరిన వారికి కండువాలు కప్పి ఆహ్వానించిన ఎమ్మెల్యే



తెల్లాపూర్‌లో బీఆర్ఎస్‌లో చేరిన వారికి కండువాలు కప్పి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి

రామచంద్రాపురం, అక్టోబర్ 30: బీఆర్ఎస్‌లోకి చేరికల పర్వం కొనసాగుతున్నది. ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, ప్రజా సంక్షేమాన్ని ప్రజలు మెచ్చి స్వచ్ఛందంగా కాంగ్రెస్, బీజేపీలకు చెందిన యువత, పెద్దలు పెద్దఎత్తున బీఆర్ఎస్‌లో చేరుతున్నారు. ఆర్సీపురం, భారతీనగర్ డివిజన్‌లతో పాటు తెల్లాపూర్ మున్సిపాలిటీకి చెందిన పలువురు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్యే కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఆదివారం రాత్రి ఆర్సీపురం డివిజన్‌లోని ఎస్సీ బస్తీకి చెందిన, భారతీనగర్ డివిజన్ ఎల్ఐజీకి చెందిన కాంగ్రెస్, బీజేపీ పార్టీల నుంచి బల్లా చరణ్, శంకర్, అనిరుద్, ప్రశాంత్, సాయి, వినోద్ ఆధ్వర్యంలో పలువురు యువకులు ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి, రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ భూపాల్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. తెల్లాపూర్‌లో కాంగ్రెస్ పార్టీకి చెందిన వెంకటయ్యగౌడ్, వెంకటస్వామిగౌడ్, రమేశ్‌గౌడ్, కౌన్సిలర్ జ్యోతిశ్రీకాంత్‌రెడ్డి ఆధ్వర్యంలో అంబేద్కర్‌కాలనీ, కొమురంభీమ్ కాలనీలకు చెందిన రాజేశ్, రాజు, సుమన్, నంద, రాహుల్, వినయ్, గోపి, శివ, వెంకటసాయి, తిరుమల, అభినయ్, సాయికృష్ణలతోపాటు వందమంది బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి మాట్లాడుతూ కష్టసుఖాల్లో పాలుపంచుకోలేని కాంగ్రెస్, బీజేపీల నాయకులు ఎన్నికల సమయంలో అండగా ఉంటామంటూ నయవంచక మాటలు చెప్పడం వారి పనితీరుకు నిదర్శనమన్నారు. పదేండ్ల కాలంలో ప్రతి ఇంట్లో సంక్షేమ పథకాలు అందించడంతోపాటు ప్రతి వార్డులో కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేపట్టామని చెప్పారు. ప్రజలు ప్రగతిని గమనించిన తర్వాతనే బీఆర్ఎస్ పార్టీకి ఓట్లు వేయాలని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ మాయమాటలు నమ్మి మోసపోతే గోసపడుతామని పేర్కొన్నారు. ప్రజలు ఎన్నికల ప్రజాసంక్షేమం కోసం పాటుపడే బీఆర్ఎస్‌ను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్ పుష్పానగేశ్, మాజీ కార్పొరేటర్ అంజయ్య, సర్కిల్ అధ్యక్షుడు పరమేశ్, వైస్‌చైర్మన్ రాములుగౌడ్, మాజీ సర్పంచ్ సోమిరెడ్డి, తెల్లాపూర్ మున్సిపల్ అధ్యక్షుడు దేవేందర్‌యాదవ్, ఏఎంసీ వైస్ చైర్మన్ మల్లారెడ్డి, కౌన్సిలర్ బాబ్జీ, నాగరాజు, కోఆప్షన్ సభ్యుడు శ్రీపాల్‌రెడ్డి, నాయకులు ఆదర్శ్‌రెడ్డి, కుమార్‌గౌడ్, ఐలేశ్, విజయభాస్కర్‌రెడ్డి, ఇంద్రారెడ్డి, గోపాల్, విష్ణు, యాదగిరి, సునీల్, నర్సింహ, గూడెం విక్రమ్, రాకేశ్, కృష్ణకాంత్, గఫర్, మల్లేశ్ తదితరులు పాల్గొన్నారు.



ప్రభాకర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరుతున్న పొట్టిపల్లి యువకులు

## బీఆర్ఎస్‌లో యువకుల చేరిక

సదాశివపేట, అక్టోబర్ 30: మండల పరిధిలోని పొట్టిపల్లి గ్రామానికి చెందిన 40 మంది యువకులు రాష్ట్ర చేనేత అభివృద్ధి సంస్థ చైర్మన్, సంగారెడ్డి బీఆర్ఎస్ అభ్యర్థి చింతా ప్రభాకర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. సోమవారం స్థానిక క్యాంపు కార్యాలయంలో చింతా ప్రభాకర్ యువకులకు గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. సీఎం కేసీఆర్ చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లో చేరామని యువకులు తెలిపారు. నిత్యం ప్రజల్లో ఉండే చింతా ప్రభాకర్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకునేందుకు కృషి చేస్తామన్నారు. పార్టీలో చేరిన వారిలో శ్రీనివాస్, సంతోష్, ధనరాజ్, కార్తీక్, వెంకటేశం, భాస్కర్, శ్రీనివాస్, రజినీకాంత్, విజయ్‌కుమార్, చమన్, సంపత్, అశోక్, భూపాల్ ఉన్నారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అశోక్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పెద్దగొల్ల ఆంజనేయులు, ఎంపీటీసీ సత్యనారాయణ, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు బేగరి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్న కాంగ్రెస్ నాయకులు, పార్టీ కార్యకార్యకర్తలు

## బీఆర్ఎస్‌లో భారీగా కాంగ్రెస్ నాయకుల చేరిక

మెదక్ అర్బన్, అక్టోబర్30: రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు, మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి చేపడుతున్న నియోజకవర్గ అభివృద్ధికి ఆకర్షితులై కాంగ్రెస్ కార్యకర్తలు బీఆర్ఎస్‌లో భారీగా చేరుతున్నారు. సోమవారం హవేళీఘనపూర్ మండలంలోని సర్దన గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు 100 మంది మెదక్ ఎమ్మెల్యే పద్మారెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. వారికి ఎమ్మెల్యే గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో హవేళీఘనపూర్ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు మాణిక్యరెడ్డి, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం



మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

తూప్రాన్, అక్టోబర్ 30: అందరినీ అప్యాయంగా పలకరించే మంచి వ్యక్తి మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డిపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని, ఇలాంటి ఘటన జరగడం బాధాకరమని బీఆర్ఎస్ నాయకుడు సత్యనారాయణ గౌడ్ అన్నారు. సోమవారం తూప్రాన్‌లో విలేకరులతో మాట్లాడుతూ ఈ ఘటనపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిస్థాయి దర్యాప్తు చేసి, నిందితుడిపై చట్టపరమైన చర్యలు చేపట్టాలని, కఠినంగా శిక్షించాలన్నారు. ఆయన వెంట బీఆర్ఎస్ నాయకులు మాచిరెడ్డి కృష్ణారెడ్డి, భగవాన్ రెడ్డి ఉన్నారు.

# అభివృద్ధి చేస్తా.. ఆశీర్వదించండి

- ఝరాసంగం మండలంలోని కాక్కర్‌వాడ, మేస్త్రకాలనీకి చెందిన కాంగ్రెస్, బీజేపీ నాయకులు బీఆర్ఎస్ చేరిక
- పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించిన జహీరాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి మాణిక్‌రావు, నియోజకవర్గ ఎన్నికల ఇన్‌చార్జి దేవీప్రసాద్‌రావు



జహీరాబాద్ పట్టణంలోని కాంగ్రెస్ నాయకులకు గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే మాణిక్‌రావు, ఎన్నికల ఇన్‌చార్జి దేవీప్రసాద్‌వు

జహీరాబాద్, అక్టోబర్ 30 : బీఆర్ఎస్ ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమానికి కృషి చేస్తుందని జహీరాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి కొనింటి మాణిక్‌రావు, రాష్ట్ర బేవరేజస్ కార్పొరేషన్ మాజీ చైర్మన్, ఎన్నికల ఇన్‌చార్జి దేవీప్రసాద్‌రావు తెలిపారు. సోమవారం జహీరాబాద్ పట్టణంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఝరాసంగం మండలంలోని కాక్కర్‌వాడ గ్రామానికి చెందిన బీజేపీ, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మేస్త్రకాలనీకి చెందిన పలువురు బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రతి ఇంటికీ సంక్షేమ, అభివృద్ధి పథకాలు అందించి దేశంలోనే ఆదర్శంగా ఉందన్నారు. వ్యవసాయానికి నాణ్యమైన కరెంట్ సరఫరా, పేద విద్యార్థులు, అగ్రవర్ణ పేద విద్యార్థులు చదువుకొనేందుకు సీఎం కేసీఆర్ గురుకుల పాఠశాలలను ఏర్పాటు చేశారన్నారు. జహీరాబాద్ పట్టణంలో అన్ని కుల సంఘాలకు సామూహిక భవనాలు నిర్మాణం కోసం స్థలం, నిధులు మంజూరు చేశారన్నారు. జహీరాబాద్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామన్నారు. కాంగ్రెస్, బీజేపీలు ప్రజలకు సాధ్యంకాని హామీలు ఇచ్చి మోసం చేస్తున్నాయన్నారు. స్థానికుడిగా జహీరాబాద్ అభివృద్ధికి కట్టుబడి ఉన్నానని, ఎన్నికలో ఓట్లు వేసి ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, మాజీ కౌన్సిలర్ నామ రవికిరణ్, మాజీ పట్టణాధ్యక్షుడు ఎండీ యాకుబ్, ఝరాసంగం నాయకులు సంజీవ్, కాక్కర్‌వాడ గ్రామానికి చెందిన కాంగ్రెస్, బీజేపీకి చెందిన సీహెచ్ రాజు, హెచ్ సిద్ధు, రుద్రప్ప, సంగన్న, గోవింద్, నర్సింహులుతో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

# వంద శాతం పోలింగ్ సాధనే లక్ష్యం

- ఎన్నికల విధులు సమర్థవంతంగా నిర్వహించాలి
- మెదక్ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాజర్షి షా



హామీ పత్రాన్ని విడుదల చేస్తున్న కలెక్టర్ రాజర్షి షా, ఎస్పీ రోహిణి ప్రియదర్శిని

మెదక్, అక్టోబర్ 30 (నమస్తే తెలంగాణ): తెలంగాణ శాసనసభ సాధారణ ఎన్నికల్లో 100 శాతం పోలింగ్ సాధించాలని మెదక్ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాజర్షి షా తెలిపారు. కలెక్టర్ కార్యాలయంలోని వీసీ హాల్‌లో స్వీప్ మెదక్ జిల్లా ఆధ్వర్యంలో ఎలక్టోరల్ లిటరసీ క్లబ్ సభ్యులను భాగస్వామ్యం చేయాలని 'విద్యార్థి హామీ పత్రం' రూపొందించినట్లు తెలిపారు. ఎస్పీ రోహిణి ప్రియదర్శినితో కలిసి భవిష్యత్ ఓటర్లు, యువ ఓటర్ల హామీ పత్రాన్ని కలెక్టర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థుల తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులకు సమాచారం అందించి వంద శాతం పోలింగ్ జరిగేలా భాగస్వాములు చేయాలన్నారు. త్వరలో ఈ హామీ పత్రాలను ఉన్నత పాఠశాలలు, కళాశాలలకు అందజేయాలని, ప్రధానోపాధ్యాయులు, ప్రిన్సిపాళ్లు, ఎలక్టోరల్ లిటలిసీ క్లబ్, నోడల్ అధికారులకు అందజేసి వారితో ప్రతిజ్ఞ చేయించాలన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, డీఆర్వో పద్మ శ్రీ, ఆర్డీఓలు అంబదాసు రాజేశ్వర్, శ్రీనివాస్, స్వీప్ నోడల్ అధికారులు రాజి రెడ్డి, బ్రహ్మజీ, ఎన్నికల నోడల్ అధికారులు రాధాకిషన్, విజయలక్ష్మి, సాయిలు, రవిప్రకాశ్, శ్రీనివాస్, ఏవో యూనస్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల విధులు నిర్వహించే అధికారులు శిక్షణా తరగతులు శ్రద్ధగా విని, సమర్థవంతంగా నిర్వహించాలని మెదక్ జిల్లా ఎన్నికల అధికారి రాజర్షి షా అన్నారు. సోమవారం జిల్లాలోని పీవో, ఏపీవో, పోలింగ్ సిబ్బందికి మెదక్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన శిక్షణా కార్యక్రమంలో దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఎన్నికల విధులు నిర్వహించే అధికారులు, సిబ్బంది పోలింగ్ డే సందర్భంగా తీసుకోవాల్సిన చర్యలు, బాధ్యతపై క్లుప్తంగా వివరించారు. ఎన్నికల కమిషన్ ప్రతి అంశానికి, విధులకు సంబంధించిన నిబంధనలు జారీ చేసిన నేపథ్యంలో పీవో బుక్‌ను పొందుపర్చిన నియమావళి ప్రకారంగా విధులు నిర్వహించాలన్నారు. డిస్ట్రిబ్యూషన్ రోజు ఈవీఎంలు తీసుకుని పోలింగ్ డే పూర్తయిన తర్వాత తిరిగి ఇవ్వాల్సిన బాధ్యత పీఓలదేనన్నారు. పోలింగ్ ఏజెంట్ పేరు ఓటరు జాబితాలో ఉంటేనే ఓటేయాలని, పోలింగ్ బూత్ ఏజెంట్ ఆ నియోజకవర్గంలో ఓటరు అయి ఉండాలని, అంధులు ఓటు వేసే సందర్భంగా 18 ఏండ్లు దాటిన వారు మాత్రమే అర్హులని తెలిపారు. పోలింగ్ సిబ్బందికి సర్వీస్ ఓటరుగా ఫారం-12 డీ ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, తూప్రాన్ ఆర్డీఓ జయచంద్ర, ఆర్వో అంబదాస్ రాజేశ్వర్, డీఈవో రాధాకృష్ణ, జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.